క్లుప్తంగా

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన



పెంట్లవెల్లి: మండల పరిధిలోని కొండూరులో ఎస్‌ఐ రామేశ్వర్‌రెడ్డి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ఆధార్‌కార్డు, బ్యాంక్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం, వాట్సప్‌ల ద్వారా తెలియనివారు సమాచారం అడిగితే ఇవ్వకూడదని తెలిపారు. అలాగే తరచుగా ఫోన్ వస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది అరవింద్‌రెడ్డి, విష్ణు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం



వెల్దండ: మండల పరిధిలోని రాచూర్‌తండాలో అజూర్ పవర్ కంపెనీ ఆధ్వర్యంలో రూ.5లక్షల విలువతో ఏర్పాటు చేసిన ఫిల్టర్ వాటర్ ప్లాంట్‌ను ఆదివారం సర్పంచ్ రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రజలకు వేసవి శుద్ధ నీటిని అందించడానికి కృషిచేసిన అజూర్ పవర్ కంపెనీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏళ్లుగా వాటర్ ప్లాంట్ కోసం తండా ప్రజలు ఎదురుచూస్తున్నట్లు, దీంతో వారి సమస్య తీరిపోయిందన్నారు. అదే విధంగా నూతనంగా ఏర్పాటైన తిమ్మినోనిపల్లిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిన్ననాయక్, నాయకులు హరికిషన్‌నాయక్, గోపాల్‌నాయక్, రాంజీనాయక్, పర్శనాయక్, బాషా, హర్య, సోమ్లా, పత్య, రేడ్యా, దేవులా, శ్రీను నాయక్ తదితరులు ఉన్నారు.

సీసీ కెమెరాలు తప్పనిసరి

అచ్చంపేట రూరల్: పట్టణంలోని వ్యాపార సముదాయాలు, ప్రైవేటు, ప్రభుత్వ స్కూళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సీఐ అనుదీప్ కోరారు. ఆదివారం ఆయా పాఠశాలలు, వ్యాపార సముదాయ యజమానులతో మాట్లాడారు. దుకాణాల లోపలి భాగంతో పాటు బయట ప్రాంతాల్లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అయితే అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా సులువుగా తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రవి పాల్గొన్నారు.

హన్‌మాన్ జయంతి ఉత్సవాలకు విరాళం

కోడేరు: హన్‌మాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఎన్‌వీ ఫౌండేషన్ చైర్మన్ నక్క వేణుగోపాల్‌యాదవ్ కోడేరు గ్రామ యువకులకు ఆదివారం రూ.10వేలను విరాళంగా అందజేశారు. దీంతో గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఈశ్వర్, బాలఫీరు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాంచందర్‌జీకి ఉగాది పురస్కారం



చారకొండ: మండలంలోని శేరిఅప్పారెడ్డిపల్లికి చెందిన కవి రచయిత, తెలుగు అధ్యాపకుడు రాంచందర్‌జీకి ముడార్ వేణు పురస్కారం లభించింది. ముడార్ వేణుగోపాలాచార్ జయంతి సందర్భంగా సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో సాహితి సమితి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఆయన కవిత ద్వితీయ స్థానంలో నిలిచినందుకు అనంతపురం జెడ్పీ హెచ్‌ఎస్ పాఠశాలలో పురస్కారంతో పాటు రూ.2,116 నగదును అందిజేసి సన్మానించినట్లు రాంచందర్‌జీ తెలిపారు.

ఫిజిక్స్ అరుణ్‌కుమార్‌కు జ్ఞాపిక

కందనూలు: జిల్లా కేంద్రానికి చెందిన కవి ఫిజిక్స్ అరుణ్‌కుమార్‌కు ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నగర జల మండలి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్‌లు సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్ క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన జల పరిరక్షణ కవితోత్సవం కార్యక్రమంలో కళావేదిక జాతీయ సహాయ కార్యదర్శి, కవి ఫిజిక్స్ అరుణ్ కుమార్‌ను శాలువా, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్నం రాజేందర్ రెడ్డి, గాంధీ పుస్తకాల రచయిత డాక్టర్ వేణుగోపాల్ సత్కరించారు. ఈ సందర్భంగా వార్ ఫర్ వాటర్ అనే శీర్షికతో చదివిన కవితలో భవిష్యత్ తరాల కోసం భూగర్భ జలాలను బతికించాలని, ఐక్యరాజ్య సమితి నేటి సంవత్సరం నినాదం అయిన 'మార్పు వేగవంతం చేయాలనే' స్ఫూర్తితో ప్రతి ప్రపంచ పౌరుడు పర్యావరణం, ప్రకృతితో బాధ్యతగా ఉంటూ, నీటిని పొదుపు చేయాలని, కేర్ ఫర్ వాటర్, సేవ్ వాటర్, వాటర్ మనందరికీ లైఫ్ పార్టనర్ అంటూ సందేశాన్నికి ఈ జ్ఞాపిక అందజేశారని ఆయన పేర్కొన్నారు.

అన్ని కులాలకు ప్రాధాన్యం

ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు



మాట్లాడుతున్న గువ్వల బాలరాజు

అచ్చంపేట రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు అన్నారు. ఆదివారం ఓ ఫంక్షన్ హాలులో నియోజకవర్గ స్థాయి రెడ్డి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంలోనూ పేదలు ఉన్నారని, వారి సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పాటు పడతామన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ గొప్ప శక్తిగా ఎదిగిందన్నారు. ప్రతి కార్యకర్త కృషితో దేశ రాజకీయాల్లోకి అడుగు పెట్టామన్నారు. దేశం బీఆర్‌ఎస్ వైపు చూస్తుందన్నారు. పార్టీలో కష్టపడిన కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాజేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాజిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో అభివృద్ధి శూన్యం

డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ



మాట్లాడుతున్న వంశీకృష్ణ

అచ్చంపేట రూరల్: మున్సిపాలిటీ అవినీతిమయంగా మారిందని, అభివృద్ధి శూన్యమని డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ ఆరోపించారు. ఆదివారం మండలంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2016లో అచ్చంపేట మేజర్ గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిందని, ట్యాక్సీలు పెరిగాయే తప్పా అభివృద్ధి మాత్రం జరగడం లేదన్నారు. తాగునీరు 40శాతం వరకు అందడం లేదన్నారు. గతంలో మంత్రి కేటీఆర్ అచ్చంపేట పర్యటకు వచ్చి రూ.17కోట్ల 80లక్షలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారని, శిలాఫలకాలు మాత్రమే కన్పిస్తున్నాయన్నారు. మినీట్యాంకు బండ్ అసంపూర్తిగానే ఉందన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లను నాసిరకంగా నిర్మించారని, సిమెంట్ రాలిపోతుందని ఆరోపించారు. ఉచిత కోచింగ్‌ల పేరుతో రూ. కోటి 50లక్షలు ఎమ్మెల్యే బాలరాజు డ్రా చేశారని ఆరోపించారు. కుల సంఘాలకు రూ. కోట్లల్లో ప్రకటిస్తున్నారని, గతంలోనూ దేవాలయాలకు ప్రకటించిన డబ్బులు ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గౌరీశంకర్, సునితారెడ్డి, నూరీబేగం, చిట్టెమ్మ, సంధ్య, శ్రీనివాసులు, హరిశ్చంద్ర, మహబూబ్‌అలీ పాల్గొన్నారు.

కిరాణ దుకాణంలో చోరీ.. కేసు నమోదు

తెలకపల్లి: మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తా సమీపంలోని ఓ కిరాణ దుకాణంలో శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు తాళాలు పగలగొట్టి రూ.25 వేల నగదుతో పాటు, సిగరెట్ ప్యాకెట్లను ఎత్తుకెళ్లారు. ఈ సంఘటనకు సంబంధించి బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. స్థానిక పోలీసులు కిరాణ దుకాణాన్ని సందర్శించి పరిశీలించారు. కిరాణ దుకాణం యజమాని సాయి ప్రసాద్ ఆదివారం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ అంజయ్య తెలిపారు.

దిమ్మెను కూల్చిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

నాగర్‌కర్నూల్ క్రైం: బుద్ధుడి విగ్రహం కోసం ఏర్పాటు చేసిన దిమ్మెను కూల్చిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎస్‌ఐ వీణారెడ్డికి ఆదివారం ఫిర్యాదు చేశారు. వివరాల ప్రకారం.. మండల పరిధిలోని తూడుకుర్తిలో కొద్దిరోజుల క్రితం బుద్ధుడి విగ్రహం ఏర్పాటు చేయడం కోసం దిమ్మెను నిర్మించారు. అయితే గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం దిమ్మెను కూల్చి వేయడంతో అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు రామకృష్ణతో పాటు జానయ్య, శేఖర్, భాస్కర్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం



కల్యాణంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దంపతులు

బిజినేపల్లి: తిమ్మాజీపేట మండలంలోని ఆవంచలో వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు స్వామి వారికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. వేద పండితులు వంశీ కేశవాచారి వేద మంత్రోచ్చరణల మధ్య స్వామి వారి కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, కుచుకుళ్ల రాజేష్‌రెడ్డిపాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



ర్యాలీలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు

తెలకపల్లి: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాలెం వ్యవసాయ కళాశాల విద్యార్థులు, ప్రొఫెసర్లు డాక్టర్ జె.సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని పెద్దూరులో 3వ రోజు పాలెం వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఎన్‌హెచ్‌ఎస్ శిబిరంలో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆరోగ్యం, ఆహారం, ప్రాముఖ్యతపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లో వయ్యారిభామ నిర్మూలనపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే గ్రామంలోని రహదారులను శుభ్రం చేశారు. మట్టి నమూనా పరీక్షలు చేశారు. రసాయనాలు పిచికారీ చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, అధిక దిగుబడి వచ్చేందుకు విత్తుకోవాల్సిన విత్తనాలను సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీత, ఎంపీటీసీ సభ్యుడు లింగమయ్య పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

కోడేరు: మండల కేంద్రానికి చెందిన కుర్వ చిట్టికొండ పర్వతాలు (40) బతుకుదెరువు కోసం 15ఏళ్ల క్రితం కోడేరు నుంచి హైదరాబాద్‌కు వలస వెళ్లాడు. అయితే ఆదివారం ఉదయం వాకింగ్ చేస్తుండగా చాతిలో నొప్పి రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతిడికి భార్య శారద, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు.

'అవార్డు' బాధ్యతను పెంచింది

కల్వకుర్తిరూరల్: దీన్ దయాల్ పంచాయతీ పథకంలో అవార్డు రావడం తమపై బాధ్యతను పెంచిందని తోటపల్లి సర్పంచ్ శ్రీలతారాజేశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. రాబోయే రోజుల్లో గ్రామాన్ని మరింత ప్రగతి పథంలోకి తీసుకెళ్తామన్నారు.

తల్లిదండ్రులను మరవొద్దు



పాదపూజ చేస్తున్న కుమారులు తదితరులు

వెల్దండ: జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎన్నడూ మరచిపోవద్దని, వారికి ఎల్లప్పుడు అండగా ఉంటూ సేవ చేయాలని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, బీఆర్‌ఎస్ ఢిల్లీ అధికార ప్రతినిధి మందా జగన్నాథం పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అమ్మపాదపూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. పిల్లలను పెంచి పోషించి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులకు జీతాంతం రుణపడి ఉండాలని, ఎల్లవేళలా వారికి అండగా ఉంటూ సేవ చేయాలన్నారు. కానీ, నేటి సమాజంలో మానవత్వాన్ని మరిచిపోతున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. పిల్లలను ఉన్నత స్థానాల్లో నిలిపేందుకు ఎంతో కష్టపడ్డ తల్లిదండ్రులకు వెన్నంటి ఉండాలన్నారు. అనంతరం అమ్మ పాదపూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ భూపతిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేష్, విజితారెడ్డి, ఎంపీపీ నిర్మల, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, ఆంజనేయులు, రాజయ్య, పూరి రమేష్, బుచ్చిబాబు, విజేష్‌నాయక్ పాల్గొన్నారు.

మార్కెట్ డైరెక్టర్‌కు సన్మానం

కల్వకుర్తిరూరల్: లయన్స్ క్లబ్ సభ్యుడు కల్మిచర్ల గోపాల్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్‌గా నియామకమయ్యారు. ఆదివారం లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు రమేశ్ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సత్కరించారు. మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి శ్రీధర్, కిషన్, రాఘవేందర్ పాల్గొన్నారు.

అనుమతి లేకుండా చేపట్టిన మైనింగ్ పనులు ఆపాలి

అచ్చంపేట రూరల్: మండలంలోని చెన్నారం శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా చేపడుతున్న మైనింగ్ పనులను ఆపాలని సింగిల్‌విండ్ వైస్ చైర్మన్ పరమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మైనింగ్ తవ్వకాలు జరుగుతున్న ప్రదేశంలో స్థానిక యువకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. బ్లాస్టింగ్‌లు చేస్తున్నారని, తాగునీరు కలుషితమవుతుందన్నారు. అయితే అనుమతులు ఉన్నాయని నిర్వాహకులు దబాయిస్తున్నారని, గ్రామ పంచాయతీ నుంచి ఎవరు అనుమతి ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి వెంటనే మైనింగ్ పనులు ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యువకులు కాశన్న, రాజు, రవీందర్ పాల్గొన్నారు.

ఆలయానికి రూ.30 వేల విరాళం



ఆలయ కమిటీకి విరాళం అందజేస్తున్న దాత తిరుపతయ్య

లింగాల: మండల కేంద్రంలోని కోదండరామాలయంలో శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించే సీతారాముల కల్యాణ మహోత్సవ వేదిక ముస్తాబుకు ఆదివారం బల్మూర్ మండలం అనంతవరం గ్రామానికి చెందిన దాత వేముల తిరుపతయ్య రూ. 30 వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాతను ఆలయ కమిటీ అధ్యక్షుడు బళ్లారి నాగేశ్వర్, కమిటీ సభ్యులు అభినందించారు. ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసేందుకు దాతలు తమ వంతు సహకారం అందజేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ ఉపాధ్యక్షులు వెంకటగిరి, శ్రీనివాసులు, మల్లేష్ పాల్గొన్నారు.

బీజేపీ విధానాలను వ్యతిరేకిద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఐద్వా సంఘం నాయకులు

కొల్లాపూర్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం సీపీఎం నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ మేరకు జన చైతన్య యాత్ర అంశాలను చర్చించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరూ ఎండగట్టాలని పలు పార్టీల నాయకులు అన్నారు. సమావేశంలో సీపీఎం నాయకులు శివవర్మ, సలీం, తారాసింగ్, ముంతాజ్‌అలీ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాంచందర్‌యాదవ్, సీపీఐ పట్టణ అధ్యక్షుడు యూసూఫ్, కాంగ్రెస్ నాయకులు శివానందం, దళిత సంఘాల నాయకులు మంద నర్సింహ, పుట్టపాగ రాము, బాలరాజు తదితరులున్నారు.

కల్వకుర్తి: కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా సీపీఎం ఆధ్వర్యంలో ఈనెల 28న చేపట్టే జనచైతన్య యాత్రను విజయవంతం చేద్దామని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం కోరారు. యాత్ర విజయవంతం కోసం ఆదివారం పట్టణంలోని యూటీఎఫ్ భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆంజనేయులు, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు విజయకుమార్‌రెడ్డి, నాయకులు బ్రహ్మం, దేవిలాల్ చౌహాన్, గోపాల్, కురుమూర్తి, చిన్న, జగన్ పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌రూరల్: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 28న నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించనున్న జనచైతన్య బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సభకు సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు బిజ్జు కృష్ణన్, రాష్ట్ర నాయకులు జాన్‌వెస్లీ, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి పాల్గొంటారన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి శివ, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ శివ, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి, సీపీఎం మండల కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

ఐద్వా సంఘం ఆధ్వర్యంలో..

దేశ సమగ్రతను కాపాడేందుకు సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనచైతన్య బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పట్టణంలో జనచైతన్య బస్సు యాత్ర వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మంతటి, మల్కాపూర్ గ్రామాలలో సభ విజయవంతం కోరుతూ సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, నాగరాజుగౌడ్, బాలరాజు, సందీప్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ దగ్గర సీపీఎం మండల కార్యదర్శి కురుమయ్య జనచైతన్యయాత్ర పోస్టర్‌లను విడుదల చేశారు. కార్యక్రమంలో కురుమయ్య, ఎల్లగౌడ్, హనుమంతు, బాలస్వామి పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల నిరసన



నిరసన తెలుపుతున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

ఉప్పునుంతల: మండలంలోని తిర్మలాపూర్ శివారులో ఉన్న చింతపల్లి బ్రిడ్జి నుంచి కాంసానిపల్లి వరకు రోడ్డుపై కంకర పరిచి అర్ధాంతరంగా నిలిపేసిన రోడ్డు పనులపై ఆదివారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెల్టూరి రేణయ్య మాట్లాడుతూ వంగూరు నుంచి ఉప్పునుంతల వరకు డబుల్ రోడ్డు కోసం మూడు నెలల కిందట బ్రిడ్జి నుంచి పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ రోడ్డుపై కంకరపోసి పనులు పూర్తిచేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా స్పందించి రోడ్డు పనులు ప్రారంభించి త్వరగా పూర్తిచేయకపోతే కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా చేపట్టనున్నట్లు ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో శేఖర్‌యాదవ్, గిరి, ఇమ్మనియల్, బాలరాజు, లక్ష్మణ్, సతీష్ పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో విజయం సాధించడం ఖాయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వెంకటాపూర్‌లో యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, జగన్, చంద్రకాంత్‌రెడ్డి, రవికాంత్‌గౌడ్, మహేశ్, గోపాల్, బాలరాజు, జంగయ్యగౌడ్ పాల్గొన్నారు.

సంఘీభావ పాదయాత్రకు మద్దతు



సిర్సనగండ్ల అంబేద్కర్ విగ్రహం వద్ద డీఎస్‌పీ నాయకులు

చారకొండ: డీఎస్‌పీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ 10 వేల కి.మీ స్వరాజ్య స్థాపనకు మద్దతుగా మండలంలోని డీఎస్‌పీ ఆధ్వర్యంలో సిర్సనగండ్ల నుంచి చారకొండ వరకు 7 కి.మీ వరకు సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. సిర్సనగండ్లలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఎస్‌పీ మండల అధ్యక్షుడు విజయ్ మాట్లాడుతూ బహుజనుల రాజ్యస్థాపనకు విశారదన్ మహారాజ్ చేపట్టిన 10 వేల కి.మీ స్వరాజ్య పాదయాత్రకు మద్దతుగా ప్రతి ఒక్కరూ సంఘీబావం తెలపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వెంకటేష్, కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు మల్లేష్, ఉదయ్, మొగులయ్య, మహిళలు తదితరులు ఉన్నారు.

ఇంటింటికీ టీడీపీ ప్రచారం

అమ్రాబాద్: పదర మండలంలో ఆదివారం టీడీపీ అచ్చంపేట నియోజకర్గ ఇన్‌చార్జ్ మోపతయ్య ఆ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం చేపట్టారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, అమలుచేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మరోసారి టీడీపీని ఆదరించాలని కోరుతూ కరపత్రాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాజయ్య, వెంకటరమణ, కాశన్న, మల్లేష్, శ్రీనయ్యగౌడ్, యాదయ్యగుప్త, అంజయ్య, శ్రీనివాసులు, అంజి తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల పరిధిలోని మాదవస్వామినగర్, మంచాలకట్ట, మల్లేశ్వరంలలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎంపీ రాములు

వెల్దండ: మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన అరవింద్‌కు ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.26వేల చెక్కును ఆదివారం నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పేదప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనారోగ్యాలకు గురైతే కార్పొరేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించికొని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందుకోవచ్చన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు, జెడ్పీటీసీ సభ్యుడు భరత్ ప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు రాములు, కరుణకర్ రావు తదితరులు ఉన్నారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు ఘన సన్మానం



లింగాలలో పీపీని ఘనంగా సన్మానిస్తున్న బ్యాచ్ విద్యార్థులు, నాయకులు

లింగాల: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టులో ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన మండల పరిధిలోని అప్పాయపల్లికి చెందిన బెక్కెం జనార్దన్‌ను ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఎరుకుల సంఘం అధ్యక్షుడు ఎన్.శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు మాట్లాడారు. న్యాయవాది వృత్తితో పీపీగా నియమితులు కావడం తమకు ఎంతో గర్వకారణమని 1980–81 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, మాజీ జెడ్పీటీసీ మాకం తిరుపతయ్య, రాజునాయక్, బాలాజీ, బళ్లారి నాగేశ్వర్, శేఖర్, శ్రీహరి, వెంకట్రాం తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



చారకొండ: మండలంలోని సారంబండతండాలో సీసీ రోడ్డు పనులను ఆదివారం సర్పంచ్ రాజు నాయక్ ప్రారంభించారు. ఈజీఎస్ నిధుల నుంచి రూ.10 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. మ్మెల్యే గువ్వల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు లలితా బాల్‌సింగ్ ఉన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



తాడూరు: ఎంపీపీ శ్రీదేవి మామ గుర్రాల తిరుపతి రెడ్డి(76) అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆదివారం బలాన్‌పల్లి చేరుకొని కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన కళాకారుడు వేన్నాల నాగయ్యను పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట టీఆర్‌ఎస్ నాయకులు తిరుపతిరెడ్డి, శేకర్‌గౌడ్, విండో చైర్మన్ సమ్మద్‌పాషా, సర్పంచ్ అశోక్ ఉన్నారు. అలాగే మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. జెడ్పీటీసీ సభ్యుడు బాలగౌడ్, లక్ష్మయ్య ఉన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

కల్వకుర్తిరూరల్: వైఎస్సార్ టీపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు అర్జున్‌రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని మార్చాలకి చెందిన ఆర్‌ఎంపీల అసోసియేషన్ మండల అధ్యక్షుడు తిరుపతయ్యకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడి, కతాల్ తదితరులు పాల్గొన్నారు.